# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 27 నవంబర్ 2023


## ఈటెల పోటికి భయపడి...

# కేసిఆర్ రెండు ఛోట్ల పోటీ..!

–గజ్వేల్ ప్రజలను క్షమాపణ అడిగే అవసరం కేసీఆర్ కు ఎందుకు వచ్చింది

తూప్రాన్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ.









మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఉద్యమకారుడు బీసీ నేత ఈటెల రాజేందర్ గజ్వేల్లో చేస్తున్న పోటీకి భయపడి ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు చోట్ల పోటీకి వెళ్లారని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు ఇప్పటివరకు అందుబాటులో లేను ఇక నుండి అందుబాటులో ఉంటా నన్ను క్షమించండి అంటూ గజ్వేల్ ప్రజలను వేడుకోవాల్సిన అవసరం కేసీఆర్ ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు ఆదివారం గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం ఏర్పాటు చేసిన బిజెపి సకలజనుల విజయోత్సవ సభను తూప్రాన్ మండలం బ్రాహ్మణలపల్లి శివారులో నిర్వహించారు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులతో కలిసి నిర్వహించిన సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించారు కేసీఆర్ కొనసాగిస్తున్న నిరంకుశ పాలన ఫామ్హౌస్ పాలనకు ప్రజలు విసిగిపోయారన్నారు నిరుద్యోగులను ప్రజలను వంచించి కొనసాగిస్తున్న పరిపాలనను తెలంగాణ ప్రజలు తిరస్కరించే సమయం ఆసన్నమైందన్నారు కెసిఆర్ కుటుంబ సభ్యులపై విచారణ కొనసాగుతుందన్నారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ నేతలు ఫోన్లు మార్చుకొని తిరుగుతున్నారన్నారు ఫోన్లు మార్చుకుంటే విచారణలో నిజాలు బయటపడక తప్పవన్నారు రాష్ట్రంలో మాదిగలకు అన్యాయం చేశారన్నారు మాదిగల అభివృద్ధి కోసం కమిటీ వేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు రాష్ట్రంలో దుబ్బాక హుజురాబాద్లో బిజెపి ట్రైలర్ కొనసాగిందన్నారు ప్రస్తుతం తెలంగాణ నిర్మాణం కోసం రంగం బిజెపి సిద్ధం చేసింది అన్నాడు దళిత సీఎం దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు నియామకాలు పేరుతో ప్రజలను వంచించిన కేసీఆర్ను తెలంగాణ ప్రజలు విశ్వసించడం లేదన్నారు.

## తెలంగాణలో ధరణి పోర్టల్‌తో...

## 20లక్షల ఎకరాలను కెసిఆర్ లాక్కున్నాడు



- కెసిఆర్ దోచుకున్న సొమ్మును కక్కిస్తా
- బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి పార్టీలు ఒకటే
- ప్రశ్నిస్తే 24 కేసులు పెట్టారు
- ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ



అందోల్ మేజర్ న్యూస్ : ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకుని తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం లాక్కున్నార ని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం జోగిపేట పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజల సంపదను దోచుకున్న కేసీఆర్ దగ్గర నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నయాపైసాతో సహా కక్కిస్తామని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేత పేదల ఖాతాల్లో డబ్బును జమచేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో దొరల పరిపాలన, ప్రజా పరిపాలనకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్లు దోపిడి జరిగిందని, తాను ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించానని, నాణ్యత లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో లక్ష కోట్ల దోపిడీ జరిగిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో 25 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర మాదేనన్నారు. ఈ పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో కేసీఆర్ చెప్తారా? దొరల సర్కార్‌కు, ప్రజల సర్కార్‌కు మధ్య తేడా ఏంటో మేం చెప్తున్నామని, చూపిస్తామన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 8 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. తెలంగాణను ఇచ్చింది, మీరు చదువుకున్న స్కూళ్లను కాంగ్రెస్ కట్టించిందని, కాంగ్రెస్ పార్టీ ఎమ్ చేసిందని కాదు కేసీఆర్ ఎమ్ చేసాడు అన్నది మా సవాల్ అన్నారు. నిరుద్యోగులను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని, ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగులను రోడ్డు పాలు చేసిందన్నారు. దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేలు కమీషన్‌లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచాక ఢిల్లీలో బీజేపీని కూడా ఓడిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ కాంప్రమైజ్ కాదని, ఆ రెండు పార్టీలను ఓడించడమే మా లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు.


వివరాలు 2లో


### ఆయన మహిపాలుడు కాదు..

# శిశుపాలుడు..!

- వంద తప్పులు మించిపోయాయి..!
- ఇక మిగిలింది ప్రజా తీర్పే..!
- పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.








వివరాలు 2లో

# ఆయన మహిపాలుడు కాదు..

# శిశుపాలుడు..!

*మొదటిపేజీ తరువాయి...*

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; శిశుపాలుడు వంద తప్పులు చేసి శిక్ష అనుభవిస్తే,ఈ మహిపాలుడు చేసిన తప్పులు,పాపాలు, బెదిరింపులు, భూ కబ్జాలు వర్ణించలేని స్థాయికి చేరిపోయాయని ఇక ప్రజల తీర్పుతో ఇచ్చే ఫలితాన్ని ఆయన అనుభవించాల్సిన సమయం ఆసన్నమైందని రేవంత్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు అధికార పార్టీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అవినీతి తారా స్థాయికి వెళ్ళిపోయిందని, ఆయన బెదిరింపు రాజకీయాలతో ప్రజలు విసిగి వేసారి పోయారని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఆదివారం ఇస్నాపూర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రసంగించారు. ప్రజలు రెండుసార్లు గూడెం మహిపాల్ రెడ్డికి అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజల భూములను,పాట్లను కబ్జా చేసి అవినీతి చరిత్రలోనే నిలిచిపోయే స్థాయికి ఎదిగారని ఆరోపించారు. గూడెం మహిపాల్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకున్నా ఆయన సోదరుడ భూ కబ్జాలు బెదిరింపు రాజకీయాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. పటాన్ చెరు నియోజకవర్గన్ని ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో అధోగతి పాలు చేశారని విమర్శించారు. మహిపాల్ రెడ్డి చేసిన అవినీతి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి ని ఓడించి నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలో ఏర్పాటైన పారిశ్రామికవాడలోని పరిశ్రమలో గూడెం మహిపాల్ రెడ్డి దౌర్జన్యం శృతి మించి పోయిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి తాను తన కుటుంబం అభివృద్ధి చెందిందని ఆలోచించారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించకుండా ఇతర ప్రాంతాల వారికి ఇప్పించడం చూస్తేనే మహిపాల్ రెడ్డి ప్రతిష్టానం చేతిలో కీలుబొమ్మలా మారిందని అన్నారు. 10 సంవత్సరాల క్రితం గూడెం మహిపాల్ రెడ్డి ఆస్తులు ఎంత ఇప్పుడు ఆయన ఆస్తులు ఎంతో తెలపాలని డిమాండ్ చేశారు. అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నియోజకవర్గ ప్రజలు ఓటు ద్వారా మహిపాల్ రెడ్డికి వీడుకోలు పలికి నియోజకవర్గాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఎక్కడ బహిరంగ సభ జరిగినా కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో వ్యతిరేకత భావం కలిగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రతి సభలో ముఖ్యమంత్రి సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో అధికార పార్టీ ఓడిపోవడం తథ్యం అని అన్నారు. అధికార పార్టీ నేతలు చేసిన అవినీతి అంతా ఇంతా కాదని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో లక్ష కోట్లు పదివేల ఎకరాల భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు అధికార బారాస పార్టీపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఈసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ గెలుపు ఖాయమైందని ఇక్కడి ప్రజలను చూస్తేనే అర్థమవుతుంది అన్నారు. కాట శ్రీనివాస్ గౌడ్ ను 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇస్నాపూర్ లో జరిగిన ఈ కార్నర్ సమావేశం సభలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ధరణి పోర్టల్‌తో...

# 20లక్షల ఎకరాలను కెసిఆర్ లాక్కున్నాడు

*మొదటిపేజీ తరువాయి...*

ప్రజా సమస్యలపై తాను ప్రశ్నిస్తే నాపై 24 కేసులను పెట్టారన్నారు. నా ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసి, క్వార్టర్స్‌ను లాక్కుని పంపించేశారు. కానీ మీరు ఇల్లు లాక్కుంటే దేశ ప్రజల గుండేల్లో నేనున్నానని, వాళ్లే నా కుటుంబమని చెప్పానన్నారు. రాష్ట్రంలో బీజేపీని కాంగ్రెస్ ఖతం చేసిందన్నారు. నేను ఫిర్యాదు చేస్తే వాళ్లపై ఒక్క కేసు కూడా ఉండదని, తాను ప్రజా సమస్యలపై ప్రశ్నించిన 24 గంటల్లోపే నాపై కేసు నమోదవుతుందన్నారు. ?తొలి కెబినేట్‌లోనే ఆరు గ్యారంటీలపై సంతకం: ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజల పాలనను చూపిస్తాం. తొలి కేబినెట్ సమావేశంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెడతాం. మొదట మహా లక్ష్మీ?మ పథకాన్ని మహిళలకు అందిస్తాం. రూ.500లకు గ్యాస్ సిలీండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నెలకు రూ.2500, పంట పెట్టుబడికి ఎకరానికి రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఏకకాలంలో రూ.2 లక్షల మాఫీ, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నారు. నిన్న నాతో నిరుద్యోగులు కలిసి పేపర్ లికులపై వివరించారని, వారి కోసం జాబ్ కార్డ్ తెస్తున్నామన్నారు. ప్రతి మండలంలో ఓ ఇంటర్నేషన్ స్కూల్ ను నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటయ్యాయని, దేశాన్ని దోచుకుంటున్నాయన్నారు. దిల్లీలో మోదీకి కేసీఆర్ సహకరిస్తారు, తెలంగాణలో కేసీఆర్‌కు మోదీ సాయం చేస్తారని రాష్ట్రంలో కేసీఆర్ తన కుటుంబానికి మాత్రమే మేలు చేసుకుంటారు" అని రాహుల్‌గాంధీ విమర్శించారు. కేసీఆర్ అవినీతికి పాల్పడితే మోదీ మద్దతుగా నిలుస్తున్నారని, లోక్‌సభలో మోదీకి బీఆర్ఎస్, తెలంగాణలో కేసీఆర్‌కు మోదీ మద్దతిస్తారు. జీఎస్టీ, నోట్ల రద్దులో మద్దతు, రైతు బిల్లుకు మద్దతు తెలిపిందని, నేను మోడి చుట్టుముట్టాలని పోతే బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. కేసీఆర్ వద్దకు ఈడీ, ఐటీ దాడులు ఉండవన్నారు. ప్రతి అంశంలో తెలంగాణకు మోడీ మద్దతు, లోక్ సభలో బీఆర్ఎస్ మబీజేపీ కి మద్దతు తెలిపుతుంది. క్యాడర్ లేని ఎంఐఎం పార్టీ కూడా కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అండతో పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్, సీడబ్లు?యసీ సభ్యుడు దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎంపీ సురేష్ షేట్కార్, రాష్ట్ర నాయకురాలు త్రిష దామోదర్, పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొల్చారం భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



కొల్చారం. సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి నర్సాపూర్ నియోజకవర్గానికి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమానికి మండలం నుంచి వివిధ గ్రామాల నుండి భారీగా తల్లి వెళ్లిన బి.ఆర్.ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలుజరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రామ్ పల్లి గౌరీ శంకర్, ఎంపీపీ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్, జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, తుక్కాపూర్ ఆంజనేయులు, యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యబ్బన్న గారి మల్లారెడ్డి,యబ్బన్న గారి రవితేజ రెడ్డి, యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, అరిగే రమేష్ కుమార్, కర్రె రమేష్, ఎల్లేశం సంతోష, నరేందర్ రెడ్డి, సావిత్రి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పాశం మానసా శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని, తిరునగారి గోదావరి, గడ్డమీది నాగరాణి నరసింహులు, నెల్లి కిష్టయ్య, మన్నే శ్రీనివాస్, కరెంటు ఉమా రాజా గౌడ్, ప్రవీణ్ కుమార్ గుప్తా, అరుణ కృష్ణ గౌడ్, నింగోల చెన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు తరలి వెళ్లారు,

# మన ఓట్లు మనం వేసుకుందాం..

# మన అభివృద్ధి మనమే చేసుకుందాం.

- కుట్రలతో మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి.
- ఓట్లేసి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి.
- అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా.
- నీలం మధు ముదిరాజ్.
- పటేల్ గూడా లో బీఎస్పీ ఎన్నికల ప్రచారం.




మన ఓట్లు మనమే వేసుకొని మన అభివృద్ధి మనమే చేసుకుందామని బీఎస్పి పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. అదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం తోనే బడుగులకు రాజ్యాధికారం వస్తుందన్నారు. మనం రాజకీయంగా ఎదిగితే తమ రాజకీయ భవిష్యత్తు అంధకారంలో పడుతుందని భయంతో కొందరు నాయకులు కుట్రలు చేసి మనల్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. మనల్ని ఎదగకుండా కుట్రలు చేసిన బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలియచెప్పారు. ఒక పేద ఇంటి బిడ్డగా తనకు అందరి సమస్యలు తెలుసని తనకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పటేల్ గూడను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,పార్కుల నిర్మాణం,చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో అవరోధంగా మరీనా పరిశ్రమల కాలుష్యాన్ని కంట్రోల్ చేస్తానని తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే పటాన్ చెరు నియోజకవర్గ రూపురేఖలు మార్చుతానని, దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. పేదరికం లేని పటాన్ చెరు కోసం మన భావితరాల భవిష్యత్తు కోసం నవంబర్ 30వ తారీఖున జరిగే ఎన్నికలలో బీ ఎస్పీ పార్టీ ని బల పరచి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయిని రాకేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు పొందిన దేశ ప్రజలకు ప్రశ్నించే హక్కు, ఓటు హక్కు ప్రధానమైందన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని దూరదృష్టితో రచించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామ శ్రీనివాస్,మహేష్,రుచిత్,మహేందర్, రాజేశం, సునీల్, ప్రశాంత్, అజయ్, నర్సింలు, ప్రవీణ్, శివాజీ, మల్లేశం, తిరుపతి పాల్గొన్నారు.

# Format C-1

(For candidate to publish in Newspapers,TV)

**Declaration about Criminal cases:**

(As per the judgment dated 25th September,2018 of the Hon'ble Supreme Court in WIP(Civil) No.536 of 2011 ( Public Interest Foundation &Ors. Vs Union Of India & Anr,)

Name and address of Candidate : **NEELAM @ NILAM MADHU**

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election : **General Legislative Assembly Election 2023**

Name of Constituency : **040- PATANCHERU**

**I NEELAM @ NILAM MADHU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents**

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of the court | Case no. and dated | Status of case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) | |
|---|---|---|---|---|---|
| 1. | Hon'ble JFCM at Sangareddy | FIR No 477/2023 PS - Ameenpur | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Constable On 30th Sep 2023 at 10.30 am Neelam Madhu with 35 members took procession without permission |
| 2. | Hon'ble JFCM at Sangareddy | FIR No 691/2023 PS - Patancheru | Investigation stage | Section 145, 151, 186, 188, 341 r/w Section 149 of IPC | Complained by Head Constable that on 30th Sep 2023, Neelam Madhu and Associates gathered at Mythri Ground and moved under rally through National High Way - 65 firing Crackers. |
| 3. | Hon'ble JFCM at Sangareddy | FIR No 85/2023 PS - Jinnaram | Investigation stage | Section 147, 148, 109, 452, 324, 306/511 r/w Section 149 of IPC | Kummari Prabhakar complained that Neelam Madhu Mudiraj abused him and threatened with dire consequences. |
| 4. | Hon'ble JFCM at Sangareddy | FIR No 284/2023 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 468, 471, 447, 427, 506 r/w Section 34 of IPC | Dispute between the Directors of yoga sai Health Resources. No direct allegation against Neelam Madhu, Complainant claims that local sarpanch Neelam Madhu is involved |
| 5. | Hon'ble JFCM at Sangareddy | FIR No 191/2023 PS - Patancheru | Investigation stage | Section 188, 290 of IPC and Section 3 of PDPP Act | For displaying the banner on National Highway 65 causing hindrance to the flowing traffic |
| 6. | Hon'ble JFCM at Sangareddy | FIR No 192/2023 PS - Patancheru | Investigation stage | Section 143, 332, 506, 188, 109 r/w Section 149 of IPC | Obstructing the removal of Flexies and Hoardings which were placed beside the road of Patacheru to Isnapur |
| 7. | Hon'ble JFCM at Sangareddy | FIR No 338/2022 PS - Patancheru | Investigation stage | Section 420, 406, 120B, 447 of IPC | Complaint filed disputing the authority of execution of Sale Deed in favour of Neelam Madhu |
| 8. | Hon'ble JFCM at Sangareddy | FIR No 149/2022 PS - Patancheru | Investigation stage | Section 120B, 420, 406, 504, 416, 423, 464, 471, 506 r/w Sec 34 of IPC | Complainant P. Venugopal disputed the Authority of another Director for selling the Plot in favour of Neelam Madhu. |
| 9. | Hon'ble JFCM at Sangareddy | FIR No 687/2021 PS - Patancheru | Investigation stage | Section 420 of IPC | Sale of Plot to Neelam Madhu by Bhasker Reddy, subsequently Neelam Madhu sold the same to others. In Charge Sheet Neelam Madhu's name is excluded as "no case against him" |
| 10. | Hon'ble JFCM at Sangareddy | FIR NO 376/2021 PS - Patancheru | Investigation stage | Section 447, 427, 504 & 506 of IPC | Alleged that she came to know that Neelam Madhu occupied the Plot and found some constructions |

**(B) Details about cases of conviction for criminal offeces**

| Sl. No. | Name of the court and Date(s) of order(s) | Descriiption of offence(s) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | Nil | Nil | Nil |

# అంగరంగ వైభవం ఆధ్యాత్మిక శోభితం..!

- పారిశ్రామిక వాడలో వెలిసిన వరాలిచ్చే దేవుడు..!
- ఎంతో చరిత్ర కలిగిన స్థల పురాణం..!
- నిత్య పూజలందుకుంటున్న బోలా శంకరుడు..!
- ఎంతో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజోత్సవాలు..!
- గడ్డం బాలమణి శ్రీశైలం చొరవతో దినదినాభివృద్ధి దిశగా శైవక్షేత్రం..!



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; కార్తీకమాసం వచ్చిందంటే చాలు ఆ ప్రాంతం నిత్య పూజలు,భక్తి భావంతో షో బిల్లుతుంది..!ఎంతో పవిత్రమైన కార్తీకమాసం ఆ నెల ఆసాంతం ఉదయం 4 గంటల నుండి సాయం సంధ్యల వరకు భక్తులు భక్తి భావంతో పరవశించిపోతారు..!ఇక కార్తీక పౌర్ణమి రోజు చెప్పాల్సిన పని లేదు.ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా లక్షద్వీపోత్సవం,సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు కోలాటం ప్రవచనాల కార్యక్రమాల తో ఉత్సాహంగా గడుపుతారు.ఆరోజు ఆసాంతం భక్తి భావంతో భక్తి పారవశ్యం తో పొంగిపోతారు ఇక్కడి భక్తులు. పారిశ్రామికవాడలో దినదినాభివృద్ధి చెందుతున్న అతి పురాతన శివాలయం గురించి భక్తులకు మేజర్ న్యూస్ సవివరంగా..! సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ ప్రాంతం చుట్టుపక్కల సుమారు 10 గ్రామాలకు వ్యాపార ప్రాంతంగా అభివృద్ధి చెందింది.ఈ ప్రాంతంలో అనధికారికంగా సుమారు 50 వేల మంది ప్రజల వరకు జీవనోపాధి నిమిత్తం నివసిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల వారు ఇక్కడ ఉంటున్నారు.ఈ ప్రాంతంలో ఉన్న శివాలయం ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా నిత్య పూజలతో గుర్తింపు పొందింది.కొన్ని దశాబ్దాల క్రితం ఇక్కడ నీలకంఠుడు వెలసినట్లు చరిత్ర చెబుతుంది. 20 సంవత్సరాల క్రితం ఆదరణకు నోచుకోని ఈ దేవాలయం లో దొంగలు పడ్డారు.దేవాలయంలో నిధి నిక్షేపాలు ఉన్నాయన్న ప్రచారంతో దేవాలయంలోని శివలింగాన్ని తొలగించి తువ్వకాలు జరిపారు. అప్పట్లో ఆ గ్రామ సర్పంచ్ గా ఉన్న గడ్డం శ్రీశైలం దృష్టి ఈ క్షైవక్షేత్రం పై దృష్టి పడింది.ఈ దేవాలయాన్ని ఎలాగైనా అభివృద్ధి చేసి కనుమరుగవుతున్న చరిత్రకు కంకణం కట్టి వేలుగులోకి తేవాలని అహర్నిశలు కృషి చేసి ఆ శిథిల దేవాలయాన్ని పునర్నిర్మాణానికి నడుంబిగించారు.గ్రామ పెద్దలను,నాయకులను పార్టీలకతీతంగా ఒకతాటిపైకి తెచ్చి పరిశ్రమల యాజమాన్యాలతో చర్చలు జరిపి దేవాలయ నిర్మాణాన్ని చేపట్టి అతి సుందరంగా తీర్చిదిద్దారు. ఎంతోమంది కార్మికులు జీవనోపాధి పొందుతున్న ప్రాంతంలో ఒక చక్కని దేవాలయం నిర్మించి అందరి మన్ననలు పొందుతున్నారు గడ్డం శ్రీశైలం దంపతులు. ఇక్కడ బీహార్ రాష్ట్రానికి చెందిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికులు వేల సంఖ్యలో ఉన్నారు వారికి ఈ దేవాలయం వలన ఎంతో ఉపశమనంగా ఉంది





## నిత్య పూజలందుకుంటున్న బోలా శంకరుడు..!

గడ్డం శ్రీశైలం ఆయన సతీమణి గడ్డం బాలమణి ఆయన ఎంపీటీసీ ఆయన భార్య సర్పంచ్ రాజకీయ రంగంలో గత 25 సంవత్సరాలుగా ఉన్న ఆయన కు వ్యాపారాలు ఉన్నాయి.నిత్యం వ్యాపార ,రాజకీయ రంగంలో క్షణం తీరిక లేకుండా ఉన్నా శివాలయం గురించి వారంలో ఒకటి లేదా రెండు రోజులు కేటాయిస్తూ అతి సుందరంగా నిర్మించడంలో ఎనలేని కృషి చేశారు.స్వతహాగా అయ్యప్ప భక్తుడైన గడ్డం శ్రీశైలం గత పది సంవత్సరాల నుండి శివాలయం దగ్గర కార్తీకమాసంలో చేసే విశేష పూజలు ఈ ప్రాంత ప్రజలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. తన సొంత నిధులతో కార్యక్రమాలను నిర్వహించడం ఆశ మాస వ్యవహారం కాదు.ఈ దేవాలయం ప్రాంతంలో నవగ్రహాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు సైతం ప్రతిష్టించారు.అయితే కార్తీక పౌర్ణమి రోజు నిర్వహించే పూజలు కార్యక్రమాలు భక్తులను ఇట్టే కట్టిపడేస్తున్నాయి.ఇంత పెద్ద గ్రామపంచాయతీలో కార్తీక పౌర్ణమి రోజు అందరికీ అన్నదానం,లక్ష దీపోత్సవం,సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిపించి భోలా శంకరునితోనే బలా అనిపించుకునే స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ సాగిస్తున్నారు గడ్డం శ్రీశైలం దంపతులు

## పూర్తికావస్తున్న రామాలయ నిర్మాణం..!

ఇస్నాపూర్ లోని శివాలయ ప్రాంగణంలో రామాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.ఈ దేవాలయాన్ని అప్పటి సర్పంచ్ వెంకటరెడ్డి నిర్మాణ పనులకు నడుం బిగించినా నిధుల లేమితో నిర్మాణాన్ని ప్రారంభ దశలోనే నిలిపివేశారు. అయితే ప్రస్తుత సర్పంచ్ గడ్డం బలమని శ్రీశైలం ఆ బాధ్యతను తన భుజస్కంగాలపై వేసుకొని గ్రామ నాయకులు, పెద్దలను సంప్రదించి నిధులు సేకరించి పునర్నిర్మాణం ప్రారంభించారు.ప్రస్తుతం నిర్మాణం పూర్తి కావస్తున్న దశలో ఉందీ ఈ దేవాలయం.సుమారు నాలుగు కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఈ దేవాలయం ఈ ప్రాంతంలోనే ఎంతో ప్రతిష్టాత్మకం కానుంది.అంత భారీ నిధులు సేకరించడం ఆషామాషీ వ్యవహారం కాదు గడ్డం శ్రీశైలం పట్టుదలతో ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. పరిశ్రమల నుండి నిధులు సేకరించి అతి సుందరంగా నిర్వహిస్తున్న దేవాలయం త్వరలో భక్తులకు అందుబాటులోకి రానుంది.

## ఈ మహత్కార్యంతో నా జన్మ ధన్యమైంది..!

ఇస్నాపూర్ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం బాలమణి శ్రీశైలం. ఇస్నాపూర్ గ్రామ పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి నిర్వహింపబడుతున్న దేవాలయాల బాధ్యత తనకు దక్కడం తాను చేసుకున్న పుణ్యఫలం ఇలాంటి కార్యాలు దేవుడు అందరికీ ఇవ్వడు ఆ అదృష్టం తనకు దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను.మానవ జన్మ ఎంతో పవిత్రమైనది ఈ జన్మలో ఆధ్యాత్మిక సేవ ఒక భాగంగా చేసుకుని ముందుకు సాగాలి.వ్యాపారాలు, రాజకీయపరంగా తాను ఎంతో తీరిక లేకుండా ఉన్నా దేవాలయాల గురించి పట్టించుకోవడం తనకి ఎంతో సంతోషంగా ఉంది అన్నారు.కార్తీక పౌర్ణమి విశిష్టతను తన కుటుంబంతో పాటు ఈ ప్రాంత ప్రజలందరికీ దక్కాలని కార్తీక పౌర్ణమి రోజు సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటు లక్ష దీపోత్సవ కార్యక్రమం వల్ల గ్రామం సుభిక్షంగా ఉండాలన్న దృఢ సంకల్పంతోనే కార్యక్రమాల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్. పార్టీకే మా సంపూర్ణ మద్దతు

**మెదక్ లో పద్మ దేవేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి**

**తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ రామచందర్**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలల సమస్యలను పరిష్కారిస్తామన్న బి.ఆర్.ఎస్. పార్టీకే తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు రామచందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైన ఉన్నది అంటే అది కె.సి.ఆర్, ప్రభుత్వమే. హైదరాబాద్ నగరంలో ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ పితామహుడు, భారత రత్న డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించడం ఎంతో హర్షించదగ్గ విషయం. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి డా॥బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును పెట్టడం శుభ సూచికంగా బావిస్తున్నాం. ధళిత బంధు పథకం ద్వారా ధళితులు వ్యాపార వేత్తలుగా అభివృద్ధి చెందడానికి ధళిత బందు పథకం అద్భుతంగా ఉన్నదని, ఎలాంటి పూచికత్తు లేకుండా ధళితబందు ఇస్తున్నారు. కులాలకు, మతాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ఆడపిల్లల పెళ్ళిళ్ళ (వివాహం) కోసం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం ఎంతో మందికి ఉపయోగ పడుతుంది. పేదలకు వృద్ధ ప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు అద్భుతంగా ఉన్నాయి. రైతులకు రైతు బందు, రైతు భీమా, రుణమాఫీ అందిస్తున్న మన కె.సి.ఆర్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి నల్ల నీళ్లు ఇస్తున్నారు. వ్యవసాయ రంగానికి ప్రతి ఎకరాకు సాగు నీటిని అందిస్తున్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. మెదక్ లో పద్మాదేవేందర్ రెడ్డిని మరి మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ తాలూకా అనిల్, కన్వీనర్. నల్లాల కనకరాజు, కో కన్వీనర్ జి యాదవ్, నాయకులు జిల్లా సుధాకర్, లక్ష్మణ్, కంబాల పోచయ్య, ఇసాక్, నాగేష్, రాము షా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

**-రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



జగదేవపూర్, మేజర్ న్యూస్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని రాష్ట్ర ఎఫ్ డీ సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు.జగదేవపూర్ మండలం కు చెందిన కాంగ్రెస్ ,బిజెపి పార్టీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు,మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసు, గ్రామ బిజెపి భూత్ నంబర్ వెంకటేశం,ఇతర పార్టీల నాయకులు ,రాజు ,బాబు, వెంకటేశం, అంజయ్య, పిట్టల రాములు, పిట్టల కర్ణాకర్, ప్రవీణ్,కొత్తపేట గ్రామం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు,ఇటిక్యాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, ధర్మారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాములు , కొరవి కృష్ణస్వామి, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,ధర్మారం సర్పంచ్ పిట్టల రాజు,గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కళ్ళ తో చూసి నమ్మాలని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 10 ఏళ్లలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ల పోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, అత్మ కమిటీ డైరెక్టర్ ఐలయ్య, కో ఆప్షన్ కృష్ణ గౌడ్, రతన్, పరమేశ్వర్, నరేష్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అల్లిపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బోయిని రాకేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు పొందిన దేశ ప్రజలకు ప్రశ్నించే హక్కు, ఓటు హక్కు ప్రదానమైందన్నారు.దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని దూరదృష్టితో రచించారని కొనియాడారు.అంబేద్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామ శ్రీనివాస్,మహేష్,రుచిత్,మహేందర్, రాజేశం, సునీల్, ప్రశాంత్, అజయ్, నర్సింలు, ప్రవీణ్, శివాజీ, మల్లేశం, తిరుపతి పాల్గొన్నారు.

# రాహుల్ సభ సక్సెస్

## కాంగ్రెస్‌లో జోష్ నింపిన రాహుల్ సభ



అందోల్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం జోగిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ సభ సక్సెస్ కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపింది. ఊహించని దానికంటే రెట్టింతలు జనం రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ నింపింది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు త్రిష దామోదర ప్రసంగం యువకులకు ఉత్సాహపరిచారు. నవంబర్ 30వ తేదీ నాడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

# మళ్లీ జోరు అందుకుంటున్న కారు



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం జీడిపల్లి (గొల్లగడ్డ) గ్రామాల నాయకులు ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో స్టేట్ సర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ నాయకునికుని రేఖ మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జీడిపల్లి (గొల్లగడ్డ) నుండి యాదవ సంఘం బిజెపి,కాంగ్రెస్ నుండి 60 మంది నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది. మరియు బి.ఆర్.ఎస్ నాయకులు బైక్ ర్యాలీ ఇంటింటా ప్రచారం చేశారు. ఇందులో జడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, భూపతి రెడ్డి, ఎంపీటీసీ కత్తుల స్వర్ణలత వెంకటేష్ పాల్గొన్నారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కారు జోరుని వేగవంతం చేయాలని కెసిఆర్ చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గుర్తుంచుకొని మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చోట కన్ కరాటే తెలంగాణ స్టేట్ చీఫ్ సాయి కుమార్ గారు, రంగు గణేష్ ,శేఖర్, మహేష్ కుంట రాజు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్

- సంక్షేమానికి మొట్ట మొదట ప్రాధాన్యత ఇచ్చిందే బి ఆర్ ఎస్
- విధి వంచితులైన బాధితులను మానవీయకోణంలో ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత....
- రాజకీయ పరిణతి వచ్చిన చోట అభివృద్ధి చెందుతుంది....
- అబద్దాలు మాట్లాడటం, లేని ఆరోపణలు చేయడం మానుకోవాలి
- తల రాతలను మార్చేది వజ్రాయుధం లాంటి ఓటు....
- రైతు బంధు పుట్టించింది : బి ఆర్ ఎస్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం వచ్చిందే బి ఆర్ ఎస్ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున దుబ్బాకలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఐదు వేల పెన్షన్ ఇస్తామని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కండ్ల ముందే కనిపిస్తున్నా ప్రతిపక్షాలు పని గట్టుకొని అబద్దాలు ప్రచారం చేయడం పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.1969 తెలంగాణ ఉద్యమంలో 400 మందిని పిట్టల్లా కాల్చి చంపిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు.కేసీఆర్ చచ్చుడో ...తెలంగాణ వచ్చుడో అనే నినాదనితోనే ప్రత్యేక తెలంగాణ సాదించుకున్నామని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన వెంటనే సంక్షేమానికి మొట్ట మొదటి ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు.విధి వంచితులైన బాధితులను మానవీయ కోణంలో ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యతగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఉన్న తెలంగాణ ఊడగొట్టి ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ఆరోపించారు.నూతనంగా రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణ పరిస్థితి దయనీయంగా ఉండిందని కరెంటు లేక, సాగు నీరు లేక, త్రాగు నీరు లేక, చేనేతల ఆకలి చావులతో దయనీయ పరిస్థితుల్లో ఉన్న తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయికి ఎదగటానికి భిక్ష పెట్టిందే దుబ్బాక పాఠశాల అని చెప్పారు.రాజకీయ పరిణతి వస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 7500 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.58 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు.మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

# కలిసి నడుదాం... కాంగ్రెస్ పార్టీని గెలిపిదాం

## : రూ. 2లక్షల రైతు రుణ మాఫీ పైనే తొలి సంతకం





జహీరాబాద్, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 6గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఓటర్లకు తెలిపారు. ఆదివారం కోహీర్ మండల పరిధిలోని చింతల్ గట్టు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ, ఎంపిటిసి మల్లన్న పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మామిడ్గి నర్సింలు గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు. రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ, రూ. 500లకే గ్యాస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సులో ప్రయాణం, యువతకు ఉపాధి భరోసా, 200ల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, పేన్షన్ రూ. 4వేలకు పెంపు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్బాల్, చాంద్ పాషా, విజయకుమార్, బిచ్చయ్య, ఎన్. కుమార్, రాజు, నర్సింలు, అంజయ్య, ప్రధీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో బీహార్ కు చెందిన హరి భజన్ యాదవ్ వయసు 60 సంవత్సరాలు గత 20 సంవత్సరాలుగా బొల్లారం మల్లన్న బస్తీలో జీవిస్తున్నాడు.ఆదివారం తెల్లవారుజామున గుండె నొప్పి రావడంతో చనిపోవడం జరిగింది. అతని కుటుంబ సభ్యులు బీహార్ లో ఉండటంవల్ల వారి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని బీహార్ కు పంపియమని కోరగా బి ఆర్ ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అంబులెన్స్ మాట్లాడి పదివేల రూపాయలు సాయం చేస్తూ మృతదేహాన్ని బీహార్ కు తరలించడం జరిగింది. అక్కడ కాలనీవాసులు నిజంగా మీరు ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన వాళ్లందరికీ దేవుడుగా దొరికారు అన్న మీ మేలు ఎప్పటికీ మర్చిపోమని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డితో అన్నారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాకు కుల మత భేదాలు లేవు పేదవాళ్ళకి ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ ఆనంద్ కృష్ణ రెడ్డి ఉంటాడని కాలనీవాసులతో అన్నాడు.

# పేదల అభ్యున్నదే... కాంగ్రెస్ లక్ష్యం

- హస్తం జోరు... కారు బేజారు
- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్ పర్సన్ సుప్రియ శ్రీనేత్



జహీరాబాద్, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 6గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, హస్తం జోరుకు కారు పార్టీలో తీవ్ర అసంతృప్తికి ప్రజలు గురవుతున్నారని ఇండియ కాంగ్రెస్ డిజిటల్ ప్లాట్ ఫాం, సోషల్ మీడియా చైర్ పర్సన్ సుప్రియ శ్రీనేట్ అన్నారు. ఇంరాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు తెలుసుకోవాలని, మన పిల్లల భవిష్యత్తు గురించి అలోచన చేయాలని, అగం కావోద్దని, అలోచన చేసి ఓటు వేయాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వస్తున్నా.. మీ కోసంకార్యక్రమంలో భాగంగా కోహీర్ మండలంలోని చింతల్ గట్టు గ్రామంలో డాక్టర్ ఏ. చంద్రశేఖర్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబందుల, రాచరిక పాలన పోవాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రైతు రాజ్యం వస్తుందని, తొలి సంతకం రూ. 2లక్షలు రైతు రుణ మాఫీ చేస్తామని హామిచ్చారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో కనీసం రోడ్ల సౌకర్యం కల్పించలేదని, తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రం కోసం కొట్లాడితే తెలంగాణ వచ్చిందని, అమర వీరులను గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. కేవలం కెసిఆర్ వల్లే తెలంగాణ వచ్చినట్లు ప్రచారం చేయడం సిగ్గు చేటని చేసుకున్నారని ఏద్దేవా చేశారు. జరిగే శాసన సభ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని హామిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ గిరిజ, గౌని శివకుమార్, చింతల్ గట్టు ఎంపిటిసి మల్లన్న పాటిల్, మహ్మద్ ఎక్బాల్, రవికుమార్, చాంద్ పాషా,చంద్రశేఖర్, జూలానీ, గోపాల్, రాజన్న, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఊరూరా ఎన్నికల ప్రచారం

## – ఎమ్మెల్యే మాణిక్ రావు గెలుపు ఖాయం



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం గ్రామ గ్రామాన ముమ్మరంగా కొనసాగుతుంది. జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు గెలుపొందడం ఖాయమని మెజార్టీ కోసమే అహర్నిశలు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ శ్రేణులు గంట పతంగా చెప్తూ ప్రచారాన్ని చేస్తున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని తలపించే విధంగా శాసనసభ ఎన్నికల ప్రచారం ప్రతిరోజు గ్రామాల్లో చేపడుతున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు తమ అభ్యర్థి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ ప్రజాప్రతినిధులు గెలుపు కోసం చెమటోడ్చి ప్రచారాన్ని చేపడుతున్నారు. ఆదివారం ఝరాసంగం మండలంలోని పొట్టిపల్లి , వనంపల్లి, చిలికేపల్లి, కంబాలపల్లి,ఈదులపల్లి, ఝరాసంగం,వనంపల్లి, బొజ్జ నాయక్ నాయక్ తండా, మాచునూర్ తదితర గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరించాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు చేసేదిగా ఉందని మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే



సర్వతోముఖాభివృద్ధికి చెందుతుందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరిస్తున్నాయి.సీఎం కేసీఆర్ మాట ఇచ్చారంటే ప్రజల కోసం తప్పకుండా పథకాలు అమలు చేస్తారని కాంగ్రెస్ మేనిఫెస్టో వట్టి భోకస్ అని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదనే ఉద్దేశంతో నాయకులు ఎవరికి వారు పథకాలను ప్రకటించుకొని అమలు చేస్తామని ఓట్ల కోసం ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాణికరావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.ఆయా కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ అధ్యక్షులు రాచయ్య స్వామి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు సుభాష్ రావు పాటిల్, నరసింహులు,సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, బసవరాజ్ , నరసింహ గౌడ్,సిద్ధన్న పాటిల్ మొగులయ్య, పాండు, సంగయ్య, కిషన్, భోజ నాయక్, గణేష్ ఇంకా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఝరాసంగంలో మంత్రి హరీష్ రావ్ ఎన్నికల ప్రచారం



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావుకు మద్దతుగా ఇప్పటికే పలు రకాలుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించగా మంత్రి హరీష్ రావు కూడా భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రచారం చేయనున్నారు. భారీగా కార్యకర్తలతో రోడ్ షో చేపట్టి బహిరంగ సభ నిర్వహించి ప్రచారం చేయడానికి ఇప్పటికే స్థానిక నాయకులు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే మాణిక్ రావు గెలుపొందడం ఖాయమనే జోష్ తో ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సమయతం చేశారు.బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఝరాసంగం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం కోరారు.

# క్రాంతికిరణ్ను మరోసారి గెలిపించుకుందా.. అభివృద్ధి చేసుకుందాం

## జడ్పీటీసీపైతర మీనాక్షి సాయికుమార్



మునిపల్లి, మేజర్ న్యూస్ : అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని జడ్పీటీసీపైతర మీనాక్షి సాయికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతరసాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్కు మద్దతుగా ఆదివారంనాడు మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో జడ్పీటీసీ పైతరస మీనాక్షి స సాయికుమార్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతరసాయికుమార్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకుఓటు వేసి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ను మరోసారి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.అలాగే సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిఅందిస్తున్న పథకాలను ప్రజలకు వారు వివరించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైతర మొగులయ్య, జలాల్ పటేల్, గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాతరి మాణయ్య, మాజీ ఉపసర్పంచ్ తుడుం దుర్గయ్య, రైతుబంధు అధ్యక్షులు యాదయ్య గౌడ్, యువనాయకులు గాండ్ల నరేష్, ఫరూక్ పటేల్ , తుడుం సుభాష్, వార్డ్ మెంబర్స్ బుర్ర సురేష్, కలాల్ అంజయ్య గౌడ్, నాయికోటి జగదేశ్వర్, చీలపల్లి ఎక్బాల్, కో అప్షన్ మెంబర్ మంగలి ఆనంద్, బేగరి భాస్కర్, చాకలి నర్సింలు , బుర్ర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చింత ప్రభాకర్ సమక్షంలో...

## బిఆర్ఎస్‌లో చేరిన 100 మంది యువకులు

సదాశివపేట మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీకి చెందిన వంద మంది యువకులు ఆదివారం బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దురోజీ నాగరాజు మన్నే నరేందర్, నాని, విష్ణు శివ, చిన్న,శివ, అశ్వక్, కార్తీక్, బన్నీ,రాఘవేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం కూతురు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ గెలుపు కోసం తన కుమార్తె స్రవంతి ఆదివారం సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను తీర్చే ప్రజల మనిషి అయిన చింతప్రభాకర్ ను అందరూ ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.



# ఫాంహౌస్ పరిపాలన అందించే కెసిఆర్‌ను ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలి

● భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో బిజెపి లక్ష్యం,- గజ్వేల్ లో ఈటెలకు భయపడే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు - ఫామ్ హౌస్ పరిపాలన అందించే కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలి, తూప్రాన్. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలనను, అవినీతినీ అంత మొందిచడమే బిజెపి సంకల్పముగా పనిచేస్తున్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆదివారం తూప్రాన్ లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. దుబ్బాక హుజరాబాద్ నియోజకవర్గం లో ఉప ఎన్నికల్లో తాము తమ బలాన్ని ట్రైలర్ గా చూపించామని,ఇపుడు రాష్ట్రమంతా చూపించబోతున్నట్లు తెలిపారు. దేశంలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం వల్లనే దేశ ప్రజలు 2014లో బోఫోర్స్ నుంచి హెలికాప్టర్ కొనుగోలు వరకు అవినీతికి పాల్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పక్కకు జరిపి సమర్ధవంతమైన బిజెపి పార్టీకి అధికారాన్ని ఇచ్చారని ఆయన చెప్పారు బిజెపి ప్రభుత్వం ప్రజలకు గౌరవప్రదమైన పరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సొంత జాయిరుగా భావిస్తున్నారని, గజ్వేల్ నియోజకవర్గం లో సమర్థుడైన తమ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు భయపడి కెసిఆర్ ఓటమి భయంతో గజ్వేల్ తో పాటు కామారెడ్డి లో కూడా పోటీ చేయాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా ప్రజా వ్యతిరేకతకు భయపడి అమేతీని వదిలి వారణాసిలో పోటీ చేశారని తెలిపారు. కొమురెల్లి మల్లికార్జున స్వామి పేరుతో ప్రాజెక్టును కట్టి పేద ప్రజల ఇండ్లను భూములను సర్వస్వం కోల్పోయే విధంగా మోసం చేశారని అక్కడి ప్రజలు కేసీఆర్ను ఎంత మాత్రం క్షమించరని ప్రధాని చెప్పారు దేవుడి పేరుతో ప్రాజెక్టును కట్టి ప్రజలను మోసం చేయడం బాధాకరమైన విషయం అన్నారు ప్రజలను మోసం చేయడానికి ఆయన దీన్ని వదిలిపెట్టలేదని అన్నారు ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి మరిచిపోవడం కేసీఆర్ నైజం అన్నారు దళిత దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాననడం దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామనడం రైతులకు నీళ్లు ఇస్తామనీ చెప్పి అనేక స్కీముల పేరుతో స్కాములు చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను వదిలేసి కేవలం తన కుటుంబ సభ్యులకు కోసమే పని చేస్తున్నారని దుయ్యబట్టారు ప్రజల ఆదాయాన్ని పెంచుతానని చెప్పి కోట్ల రూపాయలను కూడా పెట్టారని ప్రధాని తెలిపారు ఫామ్ హౌస్ నుంచే పరిపాలన అందించే, సచివాలయం కు రాని ముఖ్యమంత్రి ప్రజలను కలవని వ్యక్తి ప్రజలకు అవసరమా అని ప్రధాని ప్రశ్నించారు తెలంగాణ రైతులు, అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ను ఫామ్ హౌస్ కి పరిమితం చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బోఫోర్స్ ఉంచి హెలికాప్టర్ వరకు అవినీతి అక్రమాలకు పాల్పడితే ఇక్కడ కేసీఆర్ ప్రభుత్వ పథకాల పేరుతో ఎమ్మెల్యేలు 30 శాతం కమిషన్లు పొందినట్టు ఒప్పుకోవడం నిజం కాదా అని అన్నారు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పరిపాలన అందించమని అవినీతి చెత్త పరిపాలన సంతృతీకరణకు ఈ రెండు పార్టీలు కార్బన్ కాపీలు అన్నారు కాంగ్రెస్ కెసిఆర్ ఇద్దరూ ఒకటేనని ప్రజలు వీరిద్దరి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రధాని సూచించారు బిజెపి వల్లనే తెలంగాణ ప్రతిష్ట పెరుగుతుందని ప్రధాని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పరిపాలన సాగించినప్పుడు ఎవరైనా బీసీ బిడ్డలు ముఖ్యమంత్రి అయ్యారా అనేది ప్రజలు ఆలోచించాలని బిజెపి ప్రభుత్వం వస్తే తెలంగాణలో బీసీలు ముఖ్యమంత్రి నీ చేస్తామని ప్రధాని స్పష్టం చేశారు సామాజిక న్యాయం అందించడం బిజెపి తోనే సాధ్యమవుతుందన్నారు ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ఇందుకోసం ఒక కమిటీని కూడా వేశామని ఆయన చెప్పారు. గజ్వేల్ అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కెసిఆర్ ను ఓడించదానికే తాను గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వమే నిధులను అందిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఎంతో ఆశపడి రెండోసారి కేసీఆర్ను గెలిపిస్తే భూములను గుంజుకొని పేద ప్రజలను మోసం చేశాడని పేర్కొన్నాడు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధాన్యం కొనుగోలు ధరను క్వింటాలుకు 3100 పెంచి ఇస్తామని రాజేందర్ స్పష్టం చేశారు. పదేళ్లుగా నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వక వారి ఉసురుపోసుకున్నాడని తెలిపారు. నరేంద్ర మోడీ పాల్గొన్న బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పోలీసులు వాహనాలను మధ్యలోనే ఆపినప్పటికీ జనాలు చాలా దూరం నుంచి కాలినడకన నడుచుకుంటూ వచ్చి సభలో పాల్గొనడం గమనార్ధం. ఈ సభలో ఏడు నియోజకవర్గాలకు చెందిన గజ్వేల్ సిద్దిపేట దుబ్బాక, మెదక్ నర్సాపూర్ పటాన్ చెరువు సంగారెడ్డి నియోజకవర్గాలకు చెందిన పార్టీ అభ్యర్థులు పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మట్టల ఆంజనేయులు యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కలాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్, కూచారం సర్పంచ్ బుల్లెట్ రాజు, ధర్మరాజు పల్లి చంద్రశేఖర్, జానకిరామ్, సాయిబాబా గౌడ్, దుర్గ రాజు యాదవ్, నర్సోజి, కార్యకర్తలు జనాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

: మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,





సూర్య మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అన్నారు, కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, శనివారం కొల్చారం పలు మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, రంగంపేట గ్రామంలో రంగంపేట గ్రామ అధ్యక్షులు గుండ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని ప్రజలంతా చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గారిని గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ తో సహా 30 మంది వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో కండవకప్పి విట్టల్ రెడ్డి వారిని ఆహ్వానించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతున్న దని తెలంగాణ కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజల తగిన బుద్ధి చెప్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజ్ పంతులు, వెంకట్ గౌడ్, గోండ కృష్ణ, మురళీధర్ పంతులు, బాలరాజ్, జనార్దన్ రెడ్డి, అంజాగౌడ్, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అల్లి చందు, మహేందర్ రెడ్డి, వెంకటేశం, సిలుక ప్రభాకర్, గాండ్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొత్తంశెట్టిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన యువకులు

షాక్ లో ప్రతిపక్ష పార్టీలు

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందని గడపలేదు

దేశం గర్వించేలా కేసీఆర్ పాలన



నర్సాపూర్ మేజర్ న్యూస్ : ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ, స్వలాభం కోసం చేస్తున్న నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బిజెపి లను వీడి ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరుతున్నారు. ఈరోజు కొల్చారం మండలం పొత్తంశెట్టిపల్లి గ్రామనికి చెందిన 80 మంది యువకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు, మాజీ సర్పంచ్ కొమ్ముల యాదగౌడ్, మాజీ ఎంపీటీసీ చిట్యాల యాదయ్య, నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని), సంతోష్ రావు, గౌరి శంకర్, రాజేష్, పోచయ్య, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, కొమ్ముల సురేష్ గౌడ్, భవాని ప్రసాద్, అంజయ్య, నీరజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే

**కేసిఆర్ 10సంవత్సరాల అధికారంలో ఏమి అభివృద్ధి చేశారని ఓట్లు అడుగుతున్నారు**

**బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు రెండు ఒకటేనని కెసిఆర్10 సంవత్సరాల అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేశారని ఓట్లు అడుగుతున్నారని బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ బొల్లారంలో ఇప్పటివరకు మిషన్ భగీరథ నీళ్ళు రాలేదని, ఇంటింటికి నల్ల నీళ్లు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడుగుతాను అన్న కెసిఆర్ ఈరోజు ఏ మొఖం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.అంతేకకుండా బొల్లారం లో రోడ్లు అన్ని తవ్వేసి రోడ్ల పై ప్రమాదాలు జరుగుతున్నాయని, పట్టించుకునే నాథుడే లేడన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. డిసెంబర్ 9వ తేదీన తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలను బొల్లారంలో పెద్ద ఎత్తున అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్వాల్ కృష్ణారెడ్డి, శివ సాయి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను మభ్య పెట్టకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలి




సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : శాసనసభ ఎన్నికలలో మద్యం, లిక్కర్ ప్రభావం చూపకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని శాసనసభ ఎన్నికల స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బాలకిషన్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆదివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఎలక్షన్ స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బాలకిషన్ జిల్లా ఎన్నికల అధికారి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, రిటర్నింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వేర్స్, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటినుండి ఎస్ఎస్ టి , ఎఫ్ఎస్ టి, ఇతర నిఘా బంధాలను ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తు ఎన్నికల అధికారులకు పట్టుబడిన మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేసిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్కు వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ మాట్లాడుతూ గత ఎన్నికల చరిత్రను పరిశీలించి ఎన్నికలలో నగదు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ జరిగే అవకాశాలను పరిశీలించి ఈసారి ఎన్నికలలో ఎలాంటి మనీ, మద్యం ఇతర వస్తువులను ఇచ్చి ఓటర్లను మభ్య పెట్టకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లాల నుండి అక్రమ మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా చూడాలని, బెల్ట్ షాపులు అన్నిటిని ముందస్తుగా సీజ్ చేసినందున మద్యం షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ఈ జిల్లాలో ప్రముఖులు పోటీ చేస్తున్నందున అందరికీ ఇక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కుతూహలం ఉంటుందని ఎలాంటి పొరపాటు జరిగిన పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది కావున సోషల్ మీడియా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీడియో సర్వేలెంట్స్ బృందాల ద్వారా అన్ని సమావేశాలు ఇతర ప్రజా సామూహిక ప్రాంతాలపై నిఘా పెట్టాలని, సి-విజిల్ ద్వారా వచ్చే కంప్లైంట్స్ ను ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా నిలిచేలా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ముగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకు వెంకదేశ్ బాబు 32- హుస్నాబాద్, 33-సిద్దిపేట, వివేక్ కుమార్ సిన్హా 41- దుబ్బాక, 42-గజ్వె?ల్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ సమీకృత జిల్లా కార్యలయల సముదాయంలో సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలలో విధులు నిర్వహించే సూపర్ వైజర్, అసిస్టెంట్ సూపర్ వైజర్ లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి జిల్లా మాస్టర్ ట్రైనర్ ప్రధాన అధికారి అయోధ్య రెడ్డి మరియు బృందం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... జిల్లా కేంద్రం సిద్దిపేట పట్టణం పొన్నాల శివారులో గల ఇందూరు కళాశాలలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించి సిద్దిపేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు డి బ్లాక్ ను, హుస్నాబాద్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు సి బ్లాక్, గజ్వేల్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు ఇ బ్లాక్, దుబ్బాక నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు ఏ బ్లాక్ లను సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆప్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అందజేయబడిన పిపిటి ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంకి సంబంధించిన వివిధ రౌండ్ ల వారీగా లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన కౌంటర్లు, పొలిటికల్ పార్టీ సభ్యుల సిట్టింగ్, మొత్తం కౌంటింగ్ ప్రక్రియ వీక్షించే విధంగా ఆర్వో కాబిన్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో కంట్రోల్ యూనిట్ మిషన్లను రిజల్ట్ వచ్చే వరకు ప్రతిది పొలిటికల్ పార్టీ సభ్యులకు చూపించాలని, సెంటర్లలో 24/7 సీసీ కెమెరాలలో రికార్డు అవుతూ ఉంటుందన్నారు. కంగారు పడకుండా అత్యంత జాగ్రత్తగా నెమ్మదిగా ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య ఏదైనా ఆర్వోను సంప్రదించాల తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో అత్యుత్సాహం పనికిరాదని జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. పోలింగ్ డే ముగిసిన తర్వాత నియోజకవర్గాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారు ఆ తరగతులలో ఎలాంటి డౌట్స్ ఉన్నా అధికారులకు తెలిపి నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం కౌంటింగ్ సూపర్వైజర్లుగా మరియా సెక్టర్ అధికారులుగా నియమితులైన సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి సెక్టర్ అధికారి మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ లలో సదుపాయాలకు సంబంధించి 2రోజులు ముందుగానే పర్యవేక్షణ చెయ్యాలన్నారు. అధికారులు 29వ తేదిన మీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములలో కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని వారి రూట్ మ్యాప్ అనుగుణంగా పోలింగ్ స్టేషన్లకు ఈవీఎం మిషను పోలింగ్ సిబ్బందిని బస్సుల ద్వారా చేర్చాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఎదురైనా ఆర్వో ను సంప్రదించాలని చెప్పారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సైతం ఈవిఎం మిషన్ల ను ఆయా మార్గాల గుండా ఇందూరు కళాశాలలోని స్ట్రాంగ్ రూములలో చేర్చే వరకు పూర్తి బాధ్యత సెక్టార్ అధికారులదేనని అన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం లో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కృషి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో దుబ్బాక, హుస్నాబాద్ ఆర్వోలు గరిమా అగ్రవాల్, బెన్ షాలం, ఎలక్షన్ సూపరిండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే... నా జీవితం అంకితం

- అభివృద్ధి కోసమే... రాజకీయాల్లోకి
- అవకాశం ఇవ్వండి... ఆశీర్వాదించండి..!
- విద్యార్థులు భవిష్యత్ కోసం... మీ ఓటు ఆయుధం
- విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవోదయ సిద్దు



జహీరాబాద్, మేజర్ న్యూస్ : అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సేవకే నా జీవితం అంకితం చేస్తానని, జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, భవిష్యత్ లో నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని నవోదయ సిద్దు అన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఆశీర్వాదించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, సమాజంలో మనిషికి మనిషే నమ్మకం లేకుండా పోతుందని, జీవితం అనేది చాలా విలువైందని, ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని సూచించారు. 1953 సంవత్సరంలో ఏర్పడిన జహీరాబాద్ నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని భావిస్తూ తన జీవితం ప్రజా సేవకే అంకితం అంటూ... మానవ సేవ మాధవ సేవకునిగా ఆత్మ స్థైర్యంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లుదేవుళ్లు, ప్రజల వద్దకు పాలనతో అభివృద్ధి చేసుకుందాం... అనే నినాదంతో ప్రజల్లోకి వేళ్లుతామని పేర్కొన్నారు. 77 ఎళ్ళుగా స్వాతంత్ర్య భారతంలో ఎంతో మంది పాలకులు నియోజకవర్గంలో గెలుపొందారని పేర్కొన్నారు. చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి బిడ్డకు ఉచితంగా నాణ్యమైన విద్యా, ఇల్లు లేని కుటుంబానికి సొంతింటి కల, ప్రతి గ్రామంలో లైబ్రరీ స్థాపించడం, హాజ్ యాత్ర కు వెళ్లే ముస్లీం సోదరులకు 50శాతం సబ్సిడీ, తదితర సంక్షేమ పథకాలతో ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఇంటింటికి మీ ఎమ్మెల్యే అభ్యర్థి నవోదయ సిద్దు ప్రచారంతో మీ ముందుకు వస్తున్నారని, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం : దేవి రవీందర్



కొండపాక మేజర్ న్యూస్ : కుకునూరు పల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మండల ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ అన్నారు బక్క బాల్ సాయిలు శనివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబాన్ని దేవి రవీందర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్ శ్రీనివాస్ రెడ్డిలు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయలు శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా ఇచ్చారు రోజు మాతో ప్రచారంలో పాల్గొంటూ అకస్మాత్తుగా మృతి చెందడంతో బాధాకరమని ఆదారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా ఉంటామని తెలిపారు

## మెహబూబ్ సాని దర్గాలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీ.సీ కాలనీకి చెందిన మహబూబ్ సాని దర్గాలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి చాదర్, పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దర్గా అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు వెంకట్ , నాగరాజు , వెంకటయ్య , నరేందర్ , గౌస్, దిగంబర్ , శైలేష్, స్థానిక ముస్లిం మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.